www.aksharadarbar.com
మంగళవారం 09, జూలై 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక : 133 | పేజీలు : 05 | వెల : 05

కలెక్టర్ ను కలిసిన కుడా చైర్మన్

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఇనుగాల వెంకట్రామిరెడ్డి మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుడా చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.
– అక్షర దర్బార్, వరంగల్

ఏసీబీ వరుస దాడులు

- తాజాగా లంచం తీసుకుంటూ దొరికిన పంచాయతీ కార్యదర్శి
- రూ.20 వేలతో పట్టుకున్న ఏసీబీ అధికారులు

04

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- కలెక్టరేట్ లో అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

03

గురు శిష్యుల బంధం

- బదిలీ అయిన ఉపాధ్యాయుడు
- కాళ్లు పట్టుకొని ఏడ్చిన బాలబాలికలు

03

రెచ్చిపోతున్న మట్టి దొంగలు

- రైతులకు నల్లరేగడి లేకుండా మాయం
- అనుమతులు లేకుండానే ఇటుక బట్టీలకు తరలింపు
- పట్టించుకోని అధికారులు

గ్రామాల్లోని ఊర చెరువుల్లో నల్లరేగడి మట్టి దళారుల పాలవుతోంది. సారవంతమైన నల్లరేగడి మట్టిని రైతులు తమ పంట పొలాల్లో తోలుకోవాలంటే భవిష్యత్తులో దొరకకుండా పోతున్నది. నల్లరేగడి మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీల యాజమానులు మండలంలోని నాంచారి మడూరు వజ్జరికుంట నుంచి జేసీబీ, ట్రాక్టర్లతో గ్రామంలో గుట్టలు గుట్టలుగా నలరేగడి మట్టిని ఇటుక బట్టీల కోసం తరలిస్తున్నారు. రేగడి మట్టిని సారవంతమైన నేల కోసం, వ్యవసాయ దిగుబడి కోసం ఉపాధి హామీ పథకం కింద రైతులకు వినియోగించుకోమంది. కానీ ఈ దళారులు ఇటుక బట్టీలకు సారవంతమైపోయింది. చెరువు

04

భూమిలో నుండి నల్లరేగడి తరలిస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులకు ఏమైనా ముడుపులు చెల్లాయా..? లేక అధికార పార్టీ అండదండలు ఉన్నాయా..? నిత్యం వ్యాపార దందా ఇటుక బట్టీలకు నడుస్తూనే ఉంది. దీంతోపాటు ఖమ్మం టు వరంగల్ జాతీయ రహదారిపై ఈ ఇటుక బట్టీలు ఉండడం వల్ల వచ్చి పోయే వాహనదారుల కండ్లల్లో దుమ్ము, ధూళి పడడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వెలికట్ట నుంచి నాంచారి మడూరు వరకు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. –అక్షర దర్బార్, తొర్రూరు

గుడుంబా దందా!

- పచ్చని సంసారాల్లో చిచ్చు..
- తూతూమంత్రంగా తనిఖీలు
- ఎక్సైజ్ శాఖపై విమర్శలు

02

పరకాల నియోజకవర్గంలో గుడుంబా అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. సారాకు బానిసై జనం జేబులను గుల్ల చేసుకోవడమే కాకుండా ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. అటు జేబులను ఇటు ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుంటున్నారు. అధికారుల అమ్యామ్యాలతో సారా తయారీ మళ్లీ ఊపందుకుంటోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2014లో టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే సారాను సంపూర్ణంగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టింది. దీనిపై ఆధారపడిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించింది. అయినా కొంతమంది సారాను కుటీర పరిశ్రమగా ఏర్పాటు చేసుకొని తయారు చేస్తున్న సంఘటనలు కొకొల్లలుగా కనబడుతున్నాయి. గుడుంబాతో ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా స్థావరాలపై నిఘా కొరవడటంతో గ్రామీణ ప్రాంతాలతో పాటు పొలాలు, చేన్లు, ఇండ్ల మధ్యనే కాపు సారాయిని కాస్తున్నారు. తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారనే ఎక్సైజ్ శాఖపై విమర్శలు వినిపిస్తోంది. – అక్షర దర్బార్, పరకాల

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా..!

- యథేచ్ఛగా తయారీ, అమ్మకం
- పచ్చని సంసారాల్లో చిచ్చు..
- ముందుగానే తనిఖీల సమాచారం
- తూతూ మంత్రంగా ఎక్సైజ్ తనిఖీలు
- చర్యలు తీసుకోవాలని మహిళల వేడుకోలు

అక్షర దర్బార్, పరకాల : పరకాల నియోజకవర్గంలో గుడుంబా అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. సారాకు బానిసై జనం ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటు న్నారు. అధికారుల నిర్లక్ష్యంతో సారా తయారీ మళ్లీ ఊపందుకుంటోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. 2014లో టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే సారాను సంపూర్ణంగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టింది. దీనిపై ఆధారపడిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించింది. అయినా కొంతమంది సారాను కుటీర పరిశ్రమగా ఏర్పాటు చేసుకొని తయారు చేస్తున్న ఘటనలు కోకొల్లలు.. సారా తాగి ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా గుడుంబా స్థావరాలపై నిఘా కొరవడటంతో గ్రామీణ ప్రాంతాల్లో తయారీ జోరుగా సాగుతోంది. గుడుంబా తయారీ చేసినా, రవాణా చేసినా, అమ్మకాలు చేపట్టినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖ అధికా రులు జారీ చేసిన హెచ్చరికలను గుడుంబా తయారీదా రులు, అమ్మకందారులు పెడచెవిన పెడుతున్నారు.

దానికి తోడు అత్యాశతో గుడుంబా తయారీలో స్పిరిట్, ద్రావణం, జీడిగింజల మిశ్రమం, యూరియా, నల్లచెక్క లాంటి ప్రమాదకర పదార్థాలను కలపడంతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పాడుతోంది. చిన్న వయ స్సులోనే నాటుసారాకు బానిసై అనేక మంది మృత్యు వాత పడగా, చాలా మంది మహిళలు వితంతువు లుగా మారిన తీరు కలిచి వేస్తోంది. మస్తు డిమాండుతో ప్రస్తుతం గుడుంబా వ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలు అన్న చందంగా మారింది. గ్రామాల్లో బెల్ట్ షాపుల కంటే గుడుంబాకే గిరాకీ బాగా పెరిగిందని చర్చ నడుస్తోంది. అధికారులు గుడుంబా స్థావరాలకు వెళ్లే సమయానికి గుడుంబా తయారుదా రులు అమ్మకం దారులకు ముందుగానే సమాచారం తెలుస్తోందని, దీంతో వారు అప్రమత్తమవుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. పరకాల పరిధిలోని ఎక్సైజ్ శాఖ అధికారులు నెలకు ఏదో ఒకటి దొరకబట్టి గుడుంబాను అరికట్టుతున్నట్లు తెలుపుతున్నారే తప్ప పూర్తిగా నిర్మూలించేందుకు సిద్ధంగా లేరనేది ప్రజలు బహిర్గతంగానే చర్చించుకున్నారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి గుడుంబా తయారీ, విక్రయాలపై చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుకుంటున్నారు.

వాల్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

డ్రగ్స్, గంజాయి మత్తుకు బానిసలుగా మారొద్దు

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, హనుమకొండ: యువత మత్తుకు బానిసలుగా మారొద్దని వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఆచార్య రవి రూపొందించిన వాల్ పోస్టర్లను ఆయన మంగళవారం కమిష నరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు ఎన్నో కుటుంబాలు ఛిద్రం అవుతున్నాయని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

సంక్షేమ ఫలాలు పేదోళ్లకు అందాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- భూపాలపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై సమీక్ష

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అభివృద్ధి సంక్షేమ పథకాలు పేదోళ్లకు అందినప్పే ఉపయోగం ఉంటుందని తద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళ వారం ఐ డి ఓ సి కార్యాలయపు సమావేశపు హాలులో భూపాలపల్లి నియోజక వర్గ స్థాయిలో చేపట్టిన పనులు, పురోగతి, ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న భవనాలు, నిధులు మంజూరు తదితర అంశాలు మౌలిక సదుపా యాలు కల్పన, శాఖాపరమైన అనుమతులు, నిధుల మంజూరుకు ప్రతి పాదనలపై అన్ని శాఖల జిల్లా అధికారు లతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజల సొమ్ముదుర్వినియోగం కాకుండా చూడాల్సిన భాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ప్రభుత్వ సొమ్మును రికవరీ చేసేందుకు మీ పై అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని అన్నారు. పనులు చేప ట్టకుండా చెల్లించిన ప్రభుత్వ సొమ్మును రికవరీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూపాలపల్లి నియోజక వర్గ స్థాయిలో పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికై 21 అంశాల పై సమీక్ష నిర్వహించడం జరిగిందని, అధికా రులు పెండింగ్ పనులపై మరింత ఫోకస్ చేసి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సిఎస్ ఆర్ నిధుల ద్వారా నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉందని నిధుల కొరత లేదని తెలిపారు. నిధులు మంజూరుకు ప్రతిపాదనలు వివరాలు తనకు ఇవ్వాలని నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గత సంవత్సరం ఇదే నెలలో వరదలు సంబ వించాయని ఆ సమయంలో 124 చెరువులు దెబ్బతిని పంట సాగుకు అనుకూలత లేకుండా పోయిందని అన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా నిధులు మంజూరు చేసారని ప్రాధాన్యతను గమనించి పనులు పూర్తి చేయాల న్నారు. మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశం ద్వారా నియోజక వర్గం లోని పలు సమస్యలకు పరిష్కారం లభించిందని అధికారులు నిర్దేశిత సమయానికి పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. టెండర్ దక్కించుకుని పనులను చేపట్టని పనులకు కాంట్రాక్టర్లకు 60 సి ద్వారా నోటీస్ జారీ చేసి రద్దు చేయడంతో పాటు చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశిం చారు. నియోజక వర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో, ఇతర శాఖల మంత్రులతో మాట్లాడి నిధులు తీసుకురా వడం జరుగుతుందని అధికారులు సమన్వయంతో పని చేసి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. బుద్దారం నుండి కొడవటంచ వరకు రహదారి నిర్మాణానికి రూ.59 కోట్లు, ప్రసిద్ధమైన కోటంచ దేవాలయం అభివృద్ధికి సిఎం ప్రత్యేక చొరవతో రూ. 12 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మంగళవారం సమీక్ష నిర్వహించిన అంశాలపై వచ్చే నెల 9 వ తేదీన మళ్ళీ సమీక్షించడం జరు గుతుందని ప్రగతి రావాలని తెలిపారు. సంబంధించిన శాఖ మంత్రులతో శంకుస్థాపనలు, ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. టేకుమట్ల రాఘవరెడ్డి పేట మధ్య మానేరు వాగు పై నిర్మిస్తున్న వంతెనను 20 రోజుల్లోగా పూర్తి చేయాలని, రామప్ప చెరువు నుండి వంగపల్లి చెరువు మీదుగా గణప సముద్రం చెరువులోకి నీరు సరఫరాకు గ్రావిటీ కెనాల్ నిర్మాణానికి భూ సేకరణ చేపట్టాలని, నియోజకవర్గం లోని 500 ఎకరాలకు పైబడి సాగయ్యే చెరువులకు తైబందీ చేయాలని అన్నారు. రైతులకు రైతు బీమా రెన్యువల్ గురించి అవగాహన కల్పిం చాలని తెలిపారు. వానా కాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రతి గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులు నిర్వహించాలని, దోమలు వ్యాప్తి నివారణకు పాగింగ్ చేయించాలని, మిషన్ భగీరథ నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. నెలలో మూడుసార్లు మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను శుభ్రప రుస్తూ క్లోరినేషన్ చేయాలని, పైపు లైన్ల లీకేజిని అరికట్టా లని అన్నారు. ఒడితల, నవాబుపేట, ధర్మారావుపేట, మంజూరు నగర్ లలో నూతన సబ్ స్టేషన్ ల నిర్మాణానికి స్థల సేకరణ చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. మంచిగా పనిచేసే అధి కారులకు ఎప్పుడు సపోర్ట్ ఉంటుందని వత్తిళ్ళకి లొగ్గి తల వంపులు తెచ్చుకోవడం ఉద్యోగికి మంచిది కాదని తెలిపా రు. నేను పిర్యాదు చేస్తే ఎలాంటి చర్యలు ఉంటాయో మీకు తెలుసునని, అలా కాకుండా అందరం సమన్వయంతో ప్రజల కొరకు పనిచేద్దామని అన్నారు. ఇరిగేషన్ ఎస్ ఈ సమావేశానికి హాజరు కాకపోవడంపై ఎమ్మెల్యే, కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. .మిషన్ భగీరథ సిబ్బంది 70 మంది సేవలు వినియోగానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుపయోగంగా ఉన్న కుట్టు మిషన్లు పంపిణీ కి అర్హుల జాబితా తయారు చేయాలని అన్నారు. సింగరేణి సి ఎస్ ఆర్ నిధులు రూ. 4 కోట్లు మంజూరు చేస్తే పనులు ప్రారంభించకుండానే రూ.కోటి 20 లక్షలు నిధులు చెల్లిం చారని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు వివరాలు తనకు ఇవ్వాలని మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అధికారులకు క్షేత్రస్థాయిలో ప్రతి విషయంపై అవగాహన ఉండాలని అన్నారు జిల్లా అధికారులు కింది స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కిందిస్థాయి అధికారులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలి అని తెలిపారు. నిర్దేశిత సమయానికి పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసి నివేదిక అందించాలని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికా రులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, వైద్య, విద్యా, పంచాయతి రాజ్, ఎస్సి కార్పొరేషన్, బిసి సంక్షేమ, విద్యుత్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఉపాధ్యాయుడి కాళ్ల మీద పడి వేడుకుంటున్న విద్యార్థులు

ప్లీజ్ సార్.. వెళ్లిపోవొద్దు

- బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడిని వేడుకున్న విద్యార్థులు
- కాళ్లు పట్టుకొని ఏడ్చిన వైనం

అక్షర దర్బార్,తొర్రూరు: ప్లీజ్ సార్.. వెళ్లిపోవొద్దు.. ఇక్కడే ఉండండి సార్.. అంటూ బాధాతప్త హృదయంతో ఏడుస్తున్న ఆ విద్యార్థుల వేదన వర్ణనాతీతం.. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడిని విద్యార్థులు చుట్టు ముట్టి వేడుకుంటున్న తీరు చూపరులకు సైతం కన్నీళ్లు తెప్పించింది. ఈ ఘటన తొర్రూరు డివిజన్ పరిధిలోని నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లిలో చోటుచేసుకుంది. సుమారు 14ఏళ్లుగా ఎండీ రంజాన్ స్థానిక యుపీఎస్ లో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆయన వేరే పాఠశాలకు బదిలీ అయ్యారు. బాల బాలికలను ఆత్మీయంగా పలకరిస్తూ వారికి అర్థమయ్యే రీతిలో బోధించిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మర్చిపోరు అనడానికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది. నిజంగా విద్యార్థులు వెక్కివెక్కి ఏడుస్తూ కాళ్లు పట్టుకుని మీరు ఎక్కడికి వెళ్లొద్దు సార్.. ఇక్కడే ఉండాలి.. మాకు పాఠాలు చెప్పాలి.. అంటూ విలపిస్తూ ఉండడం రంజాన్ తో పాటు తోటి ఉపాధ్యాయులు సైతం భావోద్వేగానికి గురయ్యారు.

'మల్లికాంబ'లో సీతక్క జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి అన్నదానం, పండ్ల పంపిణీ

అక్షర దర్బార్, హనుమకొండ: మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు మంగళవారం హనుమకొండ బాల సముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఘనంగా జరిగాయి. సీతక్క ఉద్యమ సహచరులు కంకణాల విజయ, సంతోష్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు అన్నదానం చేసి పండ్లు అందజేశారు. ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ సదయ్య మాట్లాడుతూ సీతక్క ఉద్యమ ప్రస్థానం, రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవ తదితర అంశాలను మరోమారు వివరించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు ఊటుకూరు సాయిరాం, కొత్తపల్లి మాజీ సర్పంచ్ కొమ్మ కుమారస్వామి, అయినవోలు దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు జక్కుల రాజు యాదవ్, సీహెచ్ కృష్ణ ప్రసన్న, సృజన, చిన్నారి తక్షీ, కంకణాల శ్రీజిత, మానిని, రామలీల పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

వనమహోత్సవాన్ని ప్రారంభిస్తున్న బిట్స్ చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి

బాలాజీ టెక్నో స్కూల్లో మొక్క నాటి నీళ్లు పోస్తున్న చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి

పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ

- బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి
- బాలాజీ టెక్నో స్కూల్లో ఘనంగా వన మహోత్సవం
- ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపు..

అక్షర దర్బార్, నర్సంపేట : పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అండ్ర రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామ శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి బిట్స్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రాజేష్, రామ్మూర్తి, రమేష్, రవీందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్

అక్షర దర్బార్, కేసముద్రం: ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. కేసముద్రం మండలానికి నూతనంగా మంజూరైన డిగ్రీ కళాశాలను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించడానికి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాట్లను మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల విద్యాభివృద్ధి కోసం పటిష్టమైన చర్యలు చేపడుతుందని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో ఐదో తరగతి నుంచి పీజీ వరకు చదువుతోపాటు వసతి కల్పించి ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కార్యాచరణ అమలు చేస్తున్నారని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ను 25 ఎకరాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, దస్రునాయక్, బండారు దయాకర్, సమ్మి గౌడ్, పోలెపాక నాగరాజు, కదిర సురేందర్, బట్టు శ్రీను, మురళి, సాంబయ్య, చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే మురళీ నాయక్

మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే గండ్ర

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

: కలెక్టర్ రాహుల్ శర్మ

వనమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జయ శంకర్ ఎకో పార్కులో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పీ కిరణ్ ఖరేతో పాటు కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎకో పార్కులో మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రోడ్లు, ఖాళీ ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అటవీ శాఖ సీసీఎఫ్ ప్రభాకర్, డీఎఫ్ఓ వసంత, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

భూపాలపల్లి ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం హబీబ్ హుస్సేన్ పిలుపునిచ్చారు. మంగళవారం జీఎం కార్యాలయ ఆవరణలో సిబ్బందికి జ్యూట్ బ్యాగులు సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ వచ్చే ఐదేళ్ల పాటు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రతినెల పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను చేపడుతామని తెలిపారు. నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసే సమయంలో బట్ట సంచులను వాడాలని సూచించారు.

జ్యూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్న జీఎం

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

రెచ్చిపోతున్న మట్టి దొంగలు

- యథేచ్ఛగా రేగడి మట్టి దందా
- అక్రమంగా ఇటుక బట్టీలకు తరలింపు
- పట్టించుకోని అధికారులు

అక్షర దర్బార్,తొర్రూరు : గ్రామాల్లోని ఊర చెరువుల్లో నల్లరేగడి మట్టి దళారుల పాలవుతోంది. సారవంతమైన నల్లరేగడి మట్టిని రైతులు తమ పంట పొలాల్లో తోలుకోవాలన్నా భవిష్యత్తులో దొరకకుండా పోతోంది. మండలంలోని నాంచారి మదూరు వజ్జరికుంట నుండి రేగడి మట్టిని ఎటువంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలకు జేసీబీ, ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. చెరువు భూమిలో నుండి నల్లరేగడి తరలిస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులకు ఏమైనా ముడుపులు చెల్లాయా..? లేక అధికార పార్టీ అండదండలు ఉన్నాయా..? నిత్యం వ్యాపార దందా ఇటుక బట్టీలకు నడుస్తూనే ఉంది. దీంతోపాటు ఖమ్మం టు వరంగల్ జాతీయ రహదారిపై ఈ ఇటుక బట్టీలు ఉండడం వల్ల వచ్చి పోయే వాహనదారుల కళ్ళల్లో దుమ్ము, ధూళి పడడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వెలికట్ట నుంచి నాంచారి మదూరు వరకు రోడ్డుపై దుమ్ముతో వాహనదారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జేసీబీ తో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్న అక్రమార్కులు

సంగెం మాజీ ఎంపీపీకి సన్మానం

అక్షర దర్బార్ సంగెం : మండలంలోని కుంటపల్లి గ్రామంలో గ్రామస్తులు ఎంపీపీ కళావతికి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి మాట్లాడుతూ. కుంటపల్లి గ్రామ ప్రజలకు ఎప్పటికి రుణపడి ఉంటానని అన్నారు. ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములం కావడం సంతృప్తినిచ్చిందని అన్నారు. పదవులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజా సేవలో ఉంటానని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు కుమార్, స్పెషల్ ఆఫీసర్ ఏపీఎం కిషన్, గ్రామ కార్యదర్శి మహ్మద్ వాజీద్, మాజీ సర్పంచులు కావటి వెంకటయ్య యాదవ్, ఎలుగోయ లింగయ్య, రౌతు నాగయ్య, మాజీ ఉపసర్పంచ్ దుడయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ కాగితాల జగన్నాథచారి, సొసైటీ డైరెక్టర్ గొపతి రాజు కుమార్ యాదవ్, నాయకులు బుసానీ మొగిలి, దానం స్వామి, జున్న దేవేందర్ యాదవ్, గుండాల మొగిలి, రౌతు నర్సయ్య, రౌతు రమేష్, చిర్ర మొగిలి, చిర్ర ఆనంద్, చిర్ర సునీల్, వార్డు సభ్యులు తదితరులు పోల్గొన్నారు.



ఎంపీపీ దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

పీఏసీఎస్ చైర్మన్ ను సన్మానించిన కేడీసీసీ చైర్మన్

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మహాదేవపూర్ పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డిని కరీంనగర్ కేడీసీసీ బ్యాంక్, నాప్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు మంగళవారం కరీంనగర్ లోని తన కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. 2023 గాను జాతీయ కో–ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎక్సలెన్సీ అవార్డును అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాదేవపూర్ పీఏసీఎస్ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని చైర్మన్ తిరుపతి రెడ్డికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డైరెక్టర్ దాసరి సమ్మయ్య పాల్గొన్నారు.

తిరుపతి రెడ్డిని సన్మానిస్తున్న రవీందర్ రావు

ఏసీబీ వరుస దాడులు

లంచం తీసుకుంటూ దొరికిన పంచాయతీ కార్యదర్శి

అక్షర దర్బార్, రఘునాదపల్లి: అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. లంచం కోసం ప్రజలను పీడిస్తున్న అవినీతి తిమింగలాలను గుర్తించి పట్టుకునేందుకు వలవేస్తున్నారు. లంచం తీసుకుంటున్న వివిధ ప్రభుత్వ శాఖల్లోని అధికారులు, ఉద్యోగులను పట్టుకుంటున్నారు. ప్రతిరోజు ఏదో ఒకచోట లంచం తీసుకుంటున్న అధికారులు లేదా ఉద్యోగులు గాని ఏసీబీ వలకు చిక్కుతున్నారు. సోమవారం మెదక్ జిల్లాలో ఓ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ తనిఖీల్లో పట్టుబడిన ఇసుక టిప్పర్ ను రిలీజ్ చేసేందుకు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయిన విషయం తెలిసిందే. తాజాగా జనగామ జిల్లాలో మంగళవారం లంచం స్వీకరిస్తూ ఓ గ్రామ పంచాయతీ కార్యదర్శి రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పగిడే శివాజీని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

పట్టుబడిన గ్రామ కార్యదర్శి

స్థానిక గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ భర్త గవ్వాని నాగేశ్వరరావును బిల్లు చెల్లింపులకు సంబంధించి లంచం డిమాండ్ చేశాడు. నాగేశ్వరరావు నుంచి రూ.20వేల లంచం తీసుకుంటూ శివాజీ అడ్డంగా బుక్ అయ్యాడు. శివాజీని ఏసీబీ అధికారులు పట్టుకుని అరెస్టు చేశారు. కోర్టులో హాజరు పరుచనున్నట్లు వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శి శివాజీని ఏసీబీ అధికారులు పట్టుకోవడం పంచాయతీ శాఖలో కలకలం సృష్టించింది. ఏసీబీ వరుస దాడులతో అవినీతిపరుల్లో గుబులు పుట్టింది.

గంజాయి దహనం

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ అధికారులు మంగళవారం దహనం చేశారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో విభాగం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న రూ.1.30 కోట్ల విలువైన ఐదు వందల ఇరవై కిలోల గంజాయిని డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అమ్మవారి పేట ప్రాంతంలో దహనం చేశారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీ రవి, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఏనుమాముల ఎస్సై నర్సింహారావు పాల్గొన్నారు.

పట్టుబడిన గంజాయితో పోలీసులు

ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం

అక్షరదర్బార్,మహాదేవపూర్: జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాదేవపూర్ కళాశాల వద్ద ఏబీవీపీ పట్టణ కార్యదర్శి పేట సాయి జెండావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ చైతన్యవంతం చేస్తూ వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా ముందుకు సాగుతూ దేశానికి ఎందరో గొప్ప మేధావులను రాజకీయ నాయకులను అందించిన ఘనత ఏబీవీపీదేనని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీధర్, ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జెండావిష్కరణ చేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన వీఆర్వోలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును సంఘం జిల్లా కమిటీ కలిసి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసి వివిధ శాఖల్లోకి సర్దుబాటు చేసిందని, దీనివల్ల రాష్ట్రంలోని మొత్తం 5,576 మంది వీఆర్వోల ఉద్యోగ భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడిందని వాపోయారు. ప్రభుత్వం వీఆర్వోల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ధరణి కమిటీ సిఫారసుల మేరకు గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడానికి వీఆర్వోల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని వారిని తిరిగి గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థలోకి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీవీఆర్ వోడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు పద్మ, కోశాధికారి వెంకటస్వామి, నాయకులు నారాయణ, చంద్రమోహన్, శ్రీనివాస్, హనుమంతు, అశోక్, సాంబశివుడు, రంజిత్, సురేష్, రమేష్, శ్రీనివాస్ ఉన్నారు.

కలెక్టర్ ను కలిసిన కుడా చైర్మన్

అక్షర దర్బార్, వరంగల్ : కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఇనుగాల వెంకట్రామిరెడ్డి మంగళవారం వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదను కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుడా చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా వీడియో

భారతీయుడు బృందానికి సీఎం రేవంత్ అభినందనలు

భారతీయుడు2' చిత్ర బృందానికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ , సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో సీక్వెల్‌గా తెరకెక్కిన భారీ బడ్జెట్ చిత్రం భారతీయుడు2. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న గ్రాండ్‌గా విడుదలకాబోతోంది. ఈ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. ఇప్పడీ సినిమా యూనిట్.. సీఎం రేవంత్ రెడ్డి షరతును పాటించి ఓ వీడియోను విడుదల చేశారు. అందుకుగానూ సీఎం చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. సినిమాల విడుదలకు ముందు టికెట్ల ధరలను పెంచాలని మా వద్దకు వచ్చేవారు తప్పని సరిగా డ్రగ్స్, సైబర్ క్రైమ్ర వంటి వాటిపై అవగాహన కల్పిస్తూ వీడియోను చేయాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి షరతు విధించారు. డ్రగ్స్‌పై మెగాస్టార్ చిరంజీవి చేసిన ఓ వీడియో గురించి చెబుతూ.. ప్రతి ఒక్కరూ అలా అవగాహన కల్పించేలా వీడియోలు చేయాలని కోరారు. ఇదే విషయాన్ని 'భారతీయుడు2' మీడియా సమావేశంలో ఓ మీడియా పర్సన్ చిత్ర యూనిట్‌ని ప్రశ్నించగా.. హీరో సిద్దార్థ్ కల్పించుకుని.. 'ఇప్పటి వరకు ఏ సీఎం కూడా మీరు ఇది చేస్తే, మేము అది చేస్తామని చెప్పలేదు' అంటూ వ్యంగ్యంగా సమాధాన మిచ్చారు. కానీ మీడియా సమావేశం అయిన కాసేపటికే తన మిస్టేక్‌ను తెలుసుకుని.. సారీ చెబుతూ, సీఎం రేవంత్ రెడ్డి షరతు తప్పకుండా పాటిస్తామని ప్రకటించారు. అనంతరం కమల్ హాసన్, డైరెక్టర్ శంకర్, సిద్దార్థ్, సముద్రఖని.. డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ.. ఓ వీడియోని విడుదల చేశారు. ఈ వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. 'డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రజా ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నానికి మద్దతుగా కమల్ హాసన్, శంకర్, సిద్దార్థ్, సముద్రఖని కలిసి ఈ అవగాహనా వీడియో రూపొందించడం హర్షించదగ్గ విషయం. ఈ సినిమా బృందానికి నా అభినందనలు తెలియజేస్తున్నాను' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

ఓ ముసలి నక్క

హరీష్ శంకర్ వార్నింగ్

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ తాజాగా పెట్టిన పోస్ట్ సంచలనం రేపుతోంది. హరీశ్ శంకర్ తన సినిమా అప్‌డేట్‌లను సోషల్ మీడియా వేదికగా పంచుకోవడంతో పాటు అభిమానులకు రిప్లయ్ ఇస్తూ వారికి ఎప్పడూ టచ్‌లో ఉంటారు. అయితే కొన్నిసార్లు ట్వీట్స్ వార్ కూడా జరుగుతూ ఉంటుంది. ఇపుడు అలాంటి వార్నింగ్ ఒకటి ట్విట్టర్ ద్వారా షేర్ చేశారు. మొన్నటికి మొన్న ఉస్తాద్ భగత్ సింగ్ ఆగిపోతుందంటూ ఓ నెటిజన్ నుంచి కామెంట్స్ వినపడగా గట్టి వార్నింగ్ తో ఇచ్చిపడేశాడు. జర్నలిస్ట్ గురించి డైరెక్టర్ హరీష్ శంకర్ తాజాగా చేసిన ట్వీట్.. ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. 'రిలీజ్ దగ్గర పడుతుంది కదా, ఏం పోస్ట్ చేసిన భయపడి తగ్గుతాడు అని ఒక ముసలి నక్క మళ్ళీ మొదలు పెడుతోంది. దయచేసి అలాంటి అపోహలు పెట్టుకోవద్దని మనవి.. నా జోలికొస్తే రేపు రిలీజ్ అయినా వదలను' అంటూ హరీష్ శంకర్ వార్నింగ్ ఇచ్చారు. అయితే,ఎవరిపై ఇంతటి కామెంట్స్ చేశాడనేది క్లారిటీ రావాల్సి ఉంది.

టూ పీసెస్ డ్రెస్ వేసుకోమన్నాడు

అలనాటి ఫొటో షూట్ గుర్తు చేసుకున్న మనీషా

'బొంబాయి'తో దక్షిణాది సినీప్రియులకు చేరువయ్యారు నటి మనీషా కొయిరాల. ఆ సినిమా విజయం తర్వాత పలు కోలీవుడ్ చిత్రాల్లో నటించి మెప్పించారు. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని మనీషా తాజాగా గుర్తుచేసుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఫొటోషూట్‌లు చేస్తామని కొందరు అడిగేవారు. ఆ సమయంలో ఓ ఫొటోగ్రాఫర్ నన్ను తెగ ప్రశంసించాడు. నేను సూపర్‌స్టార్ అవుతానంటూ పొగిడాడు. ఆ తర్వాత టూ పీసెస్ డ్రెస్ తీసుకొచ్చి వేసుకోవాలని సూచించాడు. నేను స్విమ్మింగ్ చేసే సమయంలోనే ఇలాంటి డ్రెస్‌లు వేసుకుంటానని.. సినిమాల్లో అవకాశాల కోసం ఇలాంటి డ్రెస్‌లు వేసుకోను అని నిర్మొహమాటంగా చెప్పేశాను. దీంతో ఆయన నన్ను తిట్టి అక్కడినుంచి వెళ్లిపోయాడు. 'కరగడానికి నిరాకరించే మట్టిముద్ద నుంచి ఎవరూ బొమ్మను తయారుచేయలేరు' అని అన్నాడు. నేను ఆ మాటలను ఇప్పటికీ మర్చిపోలేదు. అందరి మనస్తత్వం ఒకేలా ఉండదని అర్థం చేసుకున్నా. పెద్ద సెలబ్రిటీ అయ్యాక అతడే వచ్చి నాకు ఫొటోషూట్ చేశాడు' అని మనీషా గుర్తుచేసుకున్నారు.

'కల్కి' ఓ అద్భుత దృశ్యకావ్యం

నాగ్ అశ్విన్‌కు మహేశ్ బాబు అభినందనలు

నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' పై ప్రశంసలు కురుస్తూనే ఉన్నాయి. విడుదలైన రోజు నుంచి సినీ, రాజకీయ ప్రముఖులు ఈ చిత్రబృందాన్ని అభినందిస్తూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు వారి అభిప్రాయాన్ని తెలుపగా.. తాజాగా స్టార్ హీరో మహేశ్ బాబు ఎక్స్ వేదికగా కల్కి టీమ్‌కు శుభాకాంక్షలు చెప్పారు. తనదైన శైలిలో మూవీపై రివ్యూ ఇచ్చారు. కల్కి ఓ అద్భుతం.. జస్ట్ వావ్. నాగ్ అశ్విన్ విజన్‌కు హ్యాట్సాఫ్. ప్రతి ఫ్రేమ్ కళాఖండంలా ఉంది. అమితాబ్ బచ్చన్ స్క్రీన్ ప్రజెన్స్‌కు ఎవరూ సరితూగరు. కమల్ హాసన్ ప్రతి పాత్రకు జీవం పోస్తారు. ప్రభాస్ గొప్ప క్యారెక్టర్‌లో చాలా సులభంగా నటించారు. దీపిక ఎప్పటిలాగే అద్భుతంగా కనిపించారు. ఇంతటి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న వైజయంతీ మూవీస్‌కు అభినందనలు అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు దర్శకుడు స్పందిస్తూ.. ధన్యవాదాలు చెప్పారు. 'మీ అభినందనలు అందుకోవడం మా టీమ్‌కు ఆనందంగా ఉంది' అని రిప్లై ఇచ్చారు.